




క్షయ వ్యాధి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం పెంచలయ్య డిస్ట్రిక్ లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్ కె ఖాదర్ వలీ ఇతర ప్రోగ్రాం ఆఫీసర్లు ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి గుప్తా పార్కు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధి గురించి , టీబి చికిత్స గురించి నినాదాలు చేస్తూ ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, టీబీ నివారణ సిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం


ఎన్నికల యుద్ధానికి 'సిద్ధం'..!

..వైసిపి, టిడిపి అభ్యర్థులు ఖరారు
..ప్రచారంలో అస్త్రశస్త్రాలు

ఎన్నికల యుద్ధానికి రాజకీయ పార్టీలు సిద్ధమయ్యాయి. వడపోతల అనంతరం అభ్య ర్థులను ప్రకటించారు. అధికార పార్టీ పాతవారికే ప్రాధా న్యత ఇచ్చింది. టిడిపి కొత్తవారికి అవకాశాలు కల్పించింది. అర్థిక, అంగ బలం కలిగిన నేతలను రంగంలోకి దింపుతున్నారు. ఎంపి అభ్యర్థులు ఒకప్పుడు వైసిపిలో ఉండి ఢిల్లీలో కలిసి మెలిసి తిరిగిన స్నేహితులు ఇక్కడ ఢీ అంటే ఢీ అంటున్నారు. భారీ మొత్తంలో ఖర్చుచేయడానికి సిద్ధమయ్యారు. ఎన్నికలకు 57 రోజుల సమయం ఇవ్వడంతో అందుకు అనుగుణంగా ప్రచార వ్యూహాన్ని రచిస్తున్నారు. కొత్త జిల్లాలోని నెల్లూరు ఎంపి స్థానానికి, ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు 18 మంది పోటీ పడుతు న్నారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.



టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



వైసిపి ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సుధీర్ఘ రాజకీయ ఎన్నికలకు అధికార, ప్రతిపక్ష పార్టీలు సర్వ శక్తులు ఒడ్డుతున్నాయి. రానున్న ఎన్నికలు అధికార వైసిపికి కీలమైనవి. ప్రతిపక్ష టిడిపికి చావో రేవో అన్నట్లుంది. గెలుపుపై ఎవరి ధీమా వారికి ఉంది. 2019 ఎన్నికల్లో వైసిపి రాష్ట్రంలో మెరుగైన ఫలితాలు సాధించింది. టిడిపికి కనీసం డిపాజిట్లు కూడా దక్కలేదు. అప్పుడే జరిగిన ఎన్నికల్లో ఎంపి, పది మంది ఎంఎల్‌ఎలు, జెడ్‌పి ఛైర్మన్, మేయర్‌తోపాటు భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు అదే స్థాయిలో విజయం దక్కుతుం దని ఆపార్టీ నేతలు ఆశపడు తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైనాట్ 175 అంటూ ప్రచారం చేస్తున్నారు. టిడిపి నేతలు 1994 ఎన్నికల ఫలితాలు పునరావృతం అవుతుందని అంటు న్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత, తమకు అనుకూలంగా మారుతుందని చెబుతున్నారు. వైసిపి పాత అభ్యర్థులకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది. నెల్లూరు ఎంపి గెలుపు రాష్ట్రంలో కీలకంగా మారింది. ప్రస్తుత ఎంపిలు, జిల్లాకు చెందినవారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు పోటీ ఆసక్తి రేపుతుంది. వైసిపిలో ఎంపిలుగా కొన సాగిన ఇద్దరు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విజయసాయిరెడ్డిలు ఢీ అంటే ఢీ అంటున్నారు. ఎవరి వ్యూహాలు వారి కున్నాయి. ప్రచారం మొదలు పెట్టి అస్త్రశస్త్రాలు వాడుతున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి విమర్శలు జోలికి వెళ్లకుండా తమకు ఓటు వేయాలని కోరుతున్నారు. వైసిపి నేతలు మాత్రం ఆయనపై విమర్శలు గుప్పిస్తున్నారు. నెల్లూరు నగరం, ఉదయగిరి నుంచి మాత్రమే కొత్త వారికి అవకాశం ఇచ్చారు. ఉదయ గిరి మేకపాటి రాజారెడ్డి, నెల్లూరు నగరం ఖలీల్ అహ్మద్‌ను పోటీకి నింపారు. మిగిలిన చోట్ల పాత కాపులకే అవకాశం కల్పించారు. కందుకూరులో అభ్యర్థిని మార్పు చేసినా పక్క నియోజకవర్గం నుంచి తీసుకొచ్చి మధుసూధన్ యాదవ్‌కు అవకాశం కల్పించారు. కావలి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆత్మకూరు మేకపాటి విక్రమ్‌రెడ్డి, సర్వేపల్లి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కోవూరు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిలకు అవకాశం ఇచ్చారు. నెల్లూరు ఎంపిగా ఉన్న ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నెల్లూరు రూరల్ అసెంబ్లీకి తీసుకొచ్చారు. తెలుగుదేశంపార్టీ అభ్యర్థులను కొత్త వారికి అవకాశం ఇచ్చారు. తొలిసారిగా నలు గురు పోటీ చేస్తున్నారు. కందుకూరు నుంచి ఇంటూరి నాగేశ్వర రావు, ఉదయగిరి కాకర్ల సురేష్, కావలి కావ్యకృష్ణారెడ్డి, కోవూరు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలకు అవకాశం ఇచ్చారు. సీనియర్ నేతలైనప్పటికీ బయట నుంచి వచ్చిన నెల్లూరు రూరల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆత్మకూరు ఆనం రామనారా యణరెడ్డిలకు ఇచ్చారు. పాత కాపులు కేవలం నెల్లూరు నగరం పి.నారాయణ, సర్వేపల్లి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిలు మాత్రమే ఉండడం గమనార్హం. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈ పోరులో ఎవరి వ్యూహాలు వారికి ఉన్నప్పటికీ ప్రజలు ఎటు వైపు మొగ్గుచూపుతారో చూడాలి.



మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు

మతోన్మాదుల నుంచి దేశాన్ని కాపాడుకుందాం

ప్రజాశక్తి-నెల్లూరు

నేటి యువత అమర వీరుడు భగత్ సింగ్ స్ఫూర్తితో భారతదేశాన్ని, లౌకిక రాజ్యాంగాన్ని మతోన్మాదుల నుండి కాపాడుకోవాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాల జిల్లా కమిటీలు పిలుపు నిచ్చాయి. శనివారం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం మినీ హాల్లో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతిని పురస్కరించుకోని ' మతోన్మాతులను ఓడిద్దాం- మత సామ్రాజ్యాన్ని కాపాడుకుందాం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ మాజీ నాయకులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతు 1907వ సంవత్సరం లాయల్పూర్ జిల్లా భంగా గ్రామంలో జన్మించిన భగత్ సింగ్ చిన్నప్పటి నుండే గద్దర్ వీరులు, స్వాతంత్ర పోరాట యోధుల ఉద్యమాలకు ఆకర్షితులైయ్యారన్నారు. దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగాన్ని పెంచి పోషించారని ఆరోపించారు. ప్రజల పైన ధరల భారం, అనేక నిర్బంధాలు పెరిగిపోయి ప్రజలు ఆర్థికంగా చితికిపోయారని తెలిపారు. కాబట్టి భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో భారతదేశం నుండి మతోన్మాదులను తరిమి కొట్టాలని లౌకిక,ప్రజాస్వామ్య, వామపక్ష శక్తులను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ, జిల్లా అధ్యక్షులు బీపీ నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం హర్ష ,జిల్లా అధ్యక్షులు నరేంద్ర ,డివైఎఫ్ఐ నాయకులు చైతన్య, ఫయాజ్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

గడ్డివామి దగ్ధం

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలోని చిన్నలాట రఫీ గ్రామానికి చెందిన పూరి మెట్ల మాల్యాద్రి కి చెందిన వరిగడ్డి వామి దగ్ధమైంది. జానకి పేట గ్రామంలో రూ.25వేల విలువైన వరిగడ్డి మోపులు కొనుగోలు చేసి వామి నిర్మించారు. నిప్పురవ్వలు పడడంతో మంటలు చెలరేగి శనివారం దగ్ధమైంది. మంటలు ఆర్పేందుకు ఫైర్ ఇంజన్ వచ్చేలాగా వరిగడ్డి మొత్తం బూడిదయ్యింది.

నారాయణలో క్లిష్టమైన శస్త్రచికిత్స విజయవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

నారాయణ వైద్యశాలలో వైఎస్ఆర్ కడప జిల్లా, జమ్మలమడుగు ప్రాంతానికి చెందిన గురు స్వామి కి మెదడులో రక్తస్రావం కావడంతో అపస్మారక స్థితిలోకి చేరుకోగా నారాయణ వైద్యులు క్లిష్టమైన శస్త్ర చికిత్సలు విజయవం తంగా నిర్వహించారని ఆ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. హరిప్ర సాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నారాయణ వైద్య శాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు మీడియాకు వెల్లడించారు. జమ్మల మడుగు ప్రాంతానికి చెందిన గురుస్వామి తీవ్రమైన తలనొప్పితో బాధపడుతూ అపస్మారక స్థితికి వెళ్లడంతో కుటుంబ సభ్యులు వైద్య చికిత్సల నిమిత్తం తమ వైద్యశాలకు తీసుకొచ్చా రన్నారు.

నారాయణ హాస్పిటల్లో లోని ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టరు సాయికిరణ్ అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, మెదడులోని రక్తనాళములు బలహీనముగా ఉండి, 5 ఎన్యురిజంలు (మల్టిపుల్ ఇంట్రాక్రేనియల్ ఎన్యురిజమ్స్) ఏర్పడినట్లు, వాటి కారణంగా మెదడులో రక్తస్రావం జరిగినట్లు గుర్తించి విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించా మన్నారు. అదే విధంగా మల్టిపుల్ ఇంట్రాక్రేనియల్ ఎన్యురిజమ్స్ (బైలేటరల్ ఎమ్సిఎ బైఫర్కేషన్ ఎన్యురిజమ్స్) ఉన్న నెల్లూరు జిల్లా కురుగొండకు చెందిన ఉష, తోటపల్లి గూడూరుకు చెందిన పి. రమణమ్మలకు సైతం ఇదే తరహా శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. మల్టిపుల్ ఇంట్రాక్రేనియల్ ఎన్యురిజమ్స్ శస్త్రచికిత్స క్లిష్టమైనదని, ఇండోసైనిన్ గ్రీన్ వీడియో యాంజియోగ్రఫీ సదుపాయం ఉన్న హై ఎండ్ ఆపరేటివ్ మైక్రోస్కోప్, న్యూరో వ్యాస్కులర్ డాప్లర్ వంటి అత్యాధునిక వైద్య పరికరాలు నిష్ణాతులైన న్యూరో అనస్థీషియా బృందం డాక్టర్లు అనిల్, కృష్ణచైతన్య, పృధ్వీ బృందం సహకారంతో ఇటువంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను నారాయణ హాస్పిటల్లో విజయవంతంగా నిర్వహిస్తు న్నామని తెలిపారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెం డెంట్ డాక్టరు బి. హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా అందించా మన్నారు. ఇంత క్లిష్టమైన మెదడుకు సంబంధి ంచిన ఆపరేషన్లు చాలా ఖర్చుతో కూడుకున్న వన్నారు. ఇటువంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయ వంతంగా నిర్వహించేందుకు అనుభ వజ్ఞులైన న్యూరో సర్జరీ, న్యూరో అనస్థీషియా బృందం ఎంతో కీలకమన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఇటువంటి క్లిష్టమైన న్యూరో సర్జరీ శస్త్రచికిత్సలలో విశేషానుభవం ఉన్న డాక్టర్ల బృందాన్ని, న్యూరో వ్యాస్కులర్ డాప్లర్ వంటి అత్యాధునిక పరికరాలను అందుబాటులో ఉంచామని తెలిపారు.సమావేశంలో నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ఆర్. హరీష్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ఎం. ఆరుణాకాంత్, హాస్పిటల్ ఏజీఎం ఎ.సి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పక్షోత్సవాలు

ప్రజాశక్తి-కందుకూరు: మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు దూబగుంట 1 అంగన్ వాడీ కేంద్రంలో బి సెక్టారు వారు నిర్వహించిన "పోషకాహార పక్షోత్సవాలు"ముగింపు దశ సందర్భంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ శర్మిష్ట మాట్లాడుతూ అంగన్ వాడీ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణులు, బాలింతలకు కిశోర బాలికలకు , పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యత గురించి తెలియజేస్తామన్నారు. ప్రతి తల్లి తన బిడ్డలకు పోషక విలువలతో కూడిన ఆహారం పెట్టే విధంగా తల్లులకు అవగాహన కల్పించి, పౌష్టికాహారం పిల్లల మేధో శక్తి, చురుకుదనంపై ఎంత ప్రభావం చూపిస్తుందో తెలియజేస్తామన్నారు.గ్రామంలో అన్ని శాఖల ఉద్యోగులతో కలిసి సమన్వయంతో పని చేస్తూ గ్రామంలోని పిల్లలందరికీ, ఆట,పాటలతో కూడిన విద్య ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొందింపజేసి మా గ్రామాన్ని సుపోషిత గ్రామంగా మార్చటానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమానికి సూపర్ వైజర్ లక్ష్మి దేవమ్మ, అంగన్ వాడీ కార్యకర్తలు.. నల్లపు మాధవి, ఎస్‌కె రహంతున్నీస, ఎన్ సుభాషిణి, బి పద్మ, బి ఈశ్వరమ్మ, కె అరుణ, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

దొంగల అచూకీ తెలిపితే బహుమతి

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరులో కత్తులతో బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్న వ్యక్తులను పట్టిస్తే నగదు బహుమతులు ఇస్తామని పోలీసులు తెలిపారు.ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ (నలుపు, ఎరుపు) పై తిరుగుతూ, నకిలీ నెంబర్ ప్లేట్ వాడుతూ, హెల్మెట్లు పెట్టుకుని ముఖానికి మాస్కులు, టోపీలు పెట్టుకుంటూ, కాళ్లకు బూట్లు వేసుకుని పట్టణంలో ఈనెల 16 అర్ధ రాత్రి , 22 ఉదయం 9 గంటలకు మనుషులు ఉన్న ఇళ్లలోనికి ప్రవేశించి కొడవలి, కత్తి ఇతర ఆయుధాలు చూపించి బెదిరించి డబ్బులు తీసుకెళ్లిన కేసులలో నిందితులుగా ఉన్నారు.మీ ఏరియా లో చూసేదానికి అలాంటి ఆకారం కలిగిన, చెడు అలవాట్లు కలిగిన వ్యక్తులు ఎవరైనా ఉంటే పోలీస్ వారికి సమాచారం ఇచ్చి వారిని గుర్తించటానికి సహాయం చేసిన వారికి తగిన పరితోషికం ఇవ్వబడునని పోలీసులు తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు మీ కోరిక మేరకు గొప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

స్థానిక పామూరు రోడ్డు లో గల బి.అర్ ఆక్స్ ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్‌లో శనివారం 'వెజిటబుల్ హత్ డే'కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ పిల్లలు తాజా కూరగా యలు, ఆకుకూరలు,శాఖాహారం తీసుకోవడం వలన మంచి ఆరోగ్య వంతులుగా ఉంటారన్నారు.విద్యార్థుల ఎదుగుదలకు కావలసిన ప్రోటీన్స్ విటమిన్స్ లభిస్తాయని తెలియజేశారు.

పాఠశాల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ.. నేటితరం విద్యార్థులు కూరగాయలు, ఆకుకూరల కంటే కేక్, పిజ్జా,న్యూడిల్స్, చాక్లెట్స్,వంటి జంక్ ఫుడ్ పై ఆసక్తి కనబరుస్తున్నారని వాటికి దూరం చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులు,ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు విజ్ఞానంతో పాటు సృజనా త్మకత పెంపొందుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాలేజీ డైరెక్టర్ బి.నరేంద్ర బాబు, తదితర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'బుర్రా'ను కలిసిన కాపు నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు

బుర్రా మధుసూదన్ యాదవ్ కు లింగసముద్రం మండలం బలిజ పాలెం కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులు కలిసి మద్దతు తెలియజేశారు.శనివారం కందుకూరు నియోజకవర్గ వైసిపి కార్యాలయం కలిసిన నాయకులతో బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు తగిన ప్రాధాన్యత కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రజా సంక్షేమం అభివద్ధి అందించిన జగనన్న రాజ్యం మరలా రావాలి అంటే కులం మతం ప్రాంతాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. మద్దతు తెలిపిన వైఎస్ఆర్ సిపి బలిజ పాలెం నేతలు బట్టరుశెట్టి రాఘవ నాయుడు, సురేష్, కె.మధు, బి ప్రసాద్, బి చంద్రం , బి.శ్రీను, తదితరులు పాల్గొన్నారు

ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మాలకొండ లో శనివారం వచ్చే భక్తులకు వైద్య సేవలు అందించేందుకు డిప్యూటీ కమిషనర్ కెబి శ్రీనివాసరావు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం 5నుంచి సాయంత్రం ఐదు గంటల దాకా నిరంతరం వైద్య సేవలు అందించేందుకు వైద్యాధి కారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు.వేసవి కాలం ప్రారంభం కావడంతోపాటు ఎండలు ఎక్కువగా ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు భాగంగా చల్లట్టి మజ్జిగ, తాగునీరును సరఫరా చేశారు.

గొలగమూడిలో సోమిరెడ్డి దంపతులు

ప్రజాశక్తి,వెంకటాచలం

సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఈ ఒక్కసారి తనకు ఓటు వేసి గెలిపించాలని సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వేడుకున్నారు. మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి ఆశ్రమాన్ని శనివారం ఉదయం సోమిరెడ్డి దంపతులిద్దరూ కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి పేరిట ఆశ్రమ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం వెంకయ్య స్వామి ఆశీర్వాదం కోసం వచ్చానని తనకోసం కాదని సర్వేపల్లి బిడ్డల భవిష్యత్తు కోసం ఈ ఒక్కసారి ప్రజలందరూ ఆలోచించి తనకు ఓటు వేసి గెలిపించాలని జిల్లాలో వెంకటగిరి,గూడూరు,కోవూరు కావలిలో దోపిడీ కొనసాగుతూనే ఉందన్నారు. సర్వేపల్లి లో మాత్రం దోపిడీ ఆగేంత వరకు పోరాటాలు చేశామన్నారు. చివరకు సర్వేపల్లి లో దోపిడీకి ఫుల్ స్టాప్ పడిందన్నారు సర్వేపల్లి ప్రజలు ఆస్తులను దోపిడీ రాజ్యం నుండి రక్షించాలని స్వామి సన్నిధిలో కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కుంకాల నాగేంద్ర, మండల అధ్యక్షుడు గుమ్మడి రాజా యాదవ్, వల్లూరు రమేష్ నాయుడు, పద్మనామా నాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నారా భువనేశ్వరి

మృతుల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ

ప్రజాశక్తి-వెంకటాచలం

వైసీపీ ఐదేళ్ల పాలనలో ఏపీ మాదకద్రవ్యాలకు నిలయంగా మారిపోయిందని టిడిపి అధినేత నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆరోపించారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మండలంలోని చంద్రబాబు అక్రమ అరెస్టుతో మృతి చెందిన కార్యకర్తల కుటుం బాలకు శనివారం ఆమె పరామర్శించారు. పుంజులూరుపాడు గ్రామానికి చెందిన ఆర్ని నారాయణరెడ్డి, కురిచెర్లపాడు గ్రామానికి చెందిన బొల్ల సుబ్బ నాయుడు ఇళ్లకు చేరుకొని వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. టిడిపి వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ చంద్రబాబుపై నమ్మకంతోనే రాజధాని కోసం రైతుల 33 వేల ఎకరాలు ఇచ్చారన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబు ఎంతో కృషి చేశారని ఎంతోమందికి ఐటి ఉద్యోగాలు కల్పించారని తెలంగాణ అభివృద్ధి హైదరాబాద్ ఉందంటే దానికి కారణమే చంద్రబాబు అన్నారు. ఓటు అనే ఆయుధంతో దుర్మార్గపు పాలనకు అంతమొందించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రాన్ని అందరం కలిసి రక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మీతో పాటు మరో 10 మంది చేత టిడిపికి ఓటు వేసి చంద్రబాబుకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్వేపల్లి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పనబాక లక్ష్మి, ఎంఎల్‌సి పంచమూర్తి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఒకటో తరగతికి అడ్మిషన్ల గడువు పెంపు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న పిల్లలు (అనాథలు, హెచ్ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతులు, ఎస్సీ, ఎస్టీ) బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల పిల్లలు ఒకటో తరగతిలో ప్రవేశం పొందడానికి ఈ నెల 25తో దరఖా స్తులు స్వీకరణ గడువు ముగి యనున్న విషయం తెలిసిందే. అధిక సంఖ్యలో విద్యార్థులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ నెల 31వరకు గడువు పెంచినట్లు సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారనిమండల విద్యాశాఖ అధికారి సన్న పురెడ్డి వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

ఈ మేరకు విద్యార్థుల ని వాసానికి సమీపంలోని ఐబీ/సీబీఎస్ఇ/ఐసీఎస్ఇ/స్టేట్ సిలబస్ అ నుసరిస్తున్న అన్ని ప్రైవేటు అన్ ఎ యిడెడ్ పాఠశాలల్లో 1వ తరగ తిలో 25 శాతం కోటా క్రింద ప్రవేశం పొంద వచ్చని చెప్పారు. ఆసక్తిగలవారు దగ్గరలోని సచివాల యం, ఇంటర్నెట్, మండల విద్యాశా ఖాధికారి కార్యా లయం, మీ సేవా కేం ద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యాలయ పని వేళల్లో సమగ్ర శిక్షా పాఠశాల విద్యాశాఖ (టోల్‌ఫ్రీ) 1800-4258-599 నంబరును సంప్ర దించవచ్చని తెలిపారు. అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-పొదలకూరు

మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గం నుంచి మూడోసారి శాసన సభ్యులుగా గెలవాలని కోరుకుంటూ శనివారం పొదలకూరు ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ వైసీపీ నాయకులు పొదలకూరు శివాలయం నుంచి గొలగమూడి భగవాన్ వెంకయ్యస్వామి గుడికి కాలినడకన నడిచి వెళ్లారు. తొలుత వారంతా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాకాటి మీడియాతో మాట్లాడుతూ కాకాణి రెండుసార్లు శాసన సభ్యులుగా చేసిన

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ టిడిపి-బిజెపి-జనసేన కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వర రావుకి మద్దతు కోరుతూ ఆయన సతీమణి సౌజన్య కందుకూరు 6వ వార్డు, విక్కిరాల పేట రోడ్డులో విజయ బాలాజీ కళ్యాణ మం డపం వద్ద నుంచి శనివారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు.

ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ బజారుకు వెళ్లినా, ప్రజలు తమ అవస్థల గురించి చెప్పుకొని కన్నీళ్లు పెట్టుకుంటున్నారన్నారు. ఈ దుర్మార్గపు ప్రభుత్వాన్ని అందరం కలిసి ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు షేక్ అహ్మద్ బాషా, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, వార్డు మహిళలు తహరా బేగం, షాహిదా, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు

వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఇంటింటి ఎన్నికల ప్రచారం శనివారం స్థానిక ఉప్పు చెరువు ప్రాంతం లోని ర్వహిం చారు. కార్యక్రమంలో పాల్గొన్న బుర్రా మధుసూదన్ యాదవ్, సతీమణి బుర్రా లక్ష్మీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, ముప్పవరపు కిషోర్, మాలకొండయ్య, అయ్యన్న, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-వెంకటాచలం

కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయం పై కాకుటూరు రైతులకు విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య పి.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రకృతి సిద్ధమైన పర్యావరణ అనుకూలమైన జీవదారిత వ్యవసాయంగా వర్ణించవచ్చని సేంద్రియ వ్యవసాయం జీవుల వైవిధ్యాన్ని జీవుల వివిధ దశలను నెలలో గల సూక్ష్మజీవుల పనితనాన్ని ఉద్దీపరుస్తుందన్నారు.

కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆశ్చర్య జి విజయ్‌నంద్‌కుమార్ బాబు, డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్, డాక్టర్ యు. అనిల్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

టిబి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లూరు

క్షయ వ్యాధిని సులభంగా గుర్తించి అవసరమైన మందులు వినియోగించి వ్యాధిని నయం చేసేందుకు గుడ్లూరు వైద్య ఆరోగ్య కేంద్రానికి ట్రూ నాటు మిషన్ అందుబాటులోకి వచ్చిందని వైద్య అధికారి డాక్టర్ మారుతీ రావు శనివారం తెలిపారు. ట్రూ నాట్ మిషన్ ద్వారా పరీక్షలు జరిపి క్షయ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి నివారణ చర్యలు చేపడుతామ తెలియజేశారు. డాక్టర్ సబిహాసుల్తానా, ఆయుష్ డాక్టరు ప్రియదర్శిని పాల్గొన్నారు.

పలుచోట్ల భగత్‌సింగ్ వర్ధంతి



రక్తదానం చేస్తున్న దృశ్యం

17వ డివిజన్‌లో రక్తదాన శిబిరం

అమరులైన భగత్‌సింగ్ 93వ వర్ధంతిని పురస్కరించుకొని 17వ డివిజన్ పరిధిలోని అపోలో సెంటర్లో రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. తొలుత అమరవీరుల చిత్రపటాలకుపూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, కట్టా సతీష్‌లు మాట్లాడారు.కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టరు శ్రీరాం సతీష్, మహిళా సంఘం, సిఐటియు, విద్యా ఫౌండేషన్ నిర్వాహకులు, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీనగర్‌లో

కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ అహ్మద్, ఆవాజ్ రూరల్ కార్యదర్శి సయ్యద్ అన్సర్, ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ గౌస్ పీర్, డివైఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యులు నరేష్, నాయకులు సందాని, సిఐటియు నాయకులు జావిద్ పాల్గొన్నారు.

ఆజాద్ సెంటర్‌లో

ప్రజాశక్తి–నెల్లూరు:స్థానిక ఆజాద్ సెంటర్‌లో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. శనివారం అమరవీరుడు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసిన ఏఐవైఎఫ్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడారు.కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా ,ఇన్సాఫ్, జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, గోపాల్, అహ్మద్ భాషా, లతీఫ్, మా బాషా, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొండాయపాళెం గేట్

పట్టణంలోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో శనివారం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎం భాస్కర్ రావు విద్యార్థులతో కలిసి భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లకు నివాళులు అర్పించారు.కార్యక్రమంలోఉపాధ్యా యులు హరీష్, రాశి, విద్యార్థులు పాల్గొన్నారు.

పలు డివిజన్లలో

నగరంలోని1, 2, 18, 19, 23, 24, 25, 26, 29, 32, 33, ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలోని ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యాలయంలతోపాటు రూరల్ ప్రాంతంలోని సుమారు 11 సెంటర్లలో భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ 93వ వర్ధంతి సందర్భంగా అన్నీ సెంటర్లలో పూలమాల లేసి నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రూరల్ కన్వీనర్ చైతన్య, మాజీ డివైఎఫ్ఐ నాయకులు కొండా ప్రసాద్ ,బత్తల కష్ణయ్య , అజిజ్, సిఐటి యు నాయకులు సంపత్ కుమార్, సుబ్రహ్మణ్యం ఎస్.కె కాలేషా, సుధీర్ , కృష్ణమూర్తి , రఫీ అహ్మద్, ఎస్‌కె ఖలీల్ , షంషాద్ ,డివైఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

ఎస్ఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలో స్థానిక వై.వి.ఎం స్కూల్ నందు భగత్ సింగ్ 93వ వర్థంతి సందర్భంగా వ్యాచారచన పోటీలు నిర్వహించారు. ఆ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి డి చరణ్ కుమార్ మాట్లాడారు.కార్యక్రమంలో నగర నాయకులు విష్ణు,పవన్ తదితరులు పాల్గొన్నారు.

పిడిఎస్‌యు ఆధ్వర్యంలో

భగత్ సింగ్ 93వ వర్ధింతి సందర్భంగా విద్యార్థి సంఘం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె షారుఖ్ మాట్లాడారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్. అశోక్. ఆశీర్వాదం. వినోద్ పాల్గొన్నారు



గుడ్లూరులో నినాదాలు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడ్లూరు

భగత్ సింగ్ ఆశయాల స్ఫూర్తిగా పనిచేయాలని సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో డివైఎఫ్ఐ, సిఐటియు, ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూల మూలలు వేసి నివాళులు అర్పించారు, కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు దామా కృష్ణయ్య ,కొమరగిరి ఆంజనేయ, మహిళా సంఘం నాయకురాలు శంకర విజయలక్ష్మి, గుత్తి మల్లికార్జున రావు, ఓంకారం, కె.వి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు

స్థానిక సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు సిపిఐ కార్యాలయంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య పాల్గొని మాట్లాడారు.
కార్యక్రమంలో బి సురేష్ బాబు, ఎస్.కె హుస్సేన్, వై ఆనందమోహన్, బాల బ్రహ్మాచారి, కోటేశ్వరరావు, ఏఐవైఎఫ్ నాయకులు దుర్గాప్రసాద్, శ్రీకాంత్, రాము, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని నరు కూరులో శనివారం అమర వీరుల దినోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు నాశిన పరుశురామయ్య, గోపీల ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పించారు. ఈ సందర్భంగా గో పి, పరశురామయ్యలు మాట్లాడారు. కార్యక్రమంలో కొరివి సురేంద్ర, సౌజన్య, సునీల్, సతీష్, మోచర్ల రాధయ్య, జాకోబ్, వెంకట కృష్ణయ్య, ఎలిశమ్మ, రాజేశ్వరి, మేరమ్మ, తది తరులు పాల్గొన్నారు.

రూ.20వేలు వితరణ


చెక్కును అందజేస్తున్న కంచి పరమేశ్వర్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నిత్యాన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో ఇటీవల మృతి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10వేలు వంతున మొత్తం రూ.20వేలు నగదును దాతృత్వం చేసి తన సేవా గుణాన్ని చాటారు. ఆత్మకూరు 11వ వార్డు పరిధిలోని ఉత్తర బలిజ వీధికి చెందిన పులి దుర్గాప్రసాద్ హార్ట్ ఎటాక్‌తో ఇటీవల మృతి చెందగా.. సదరు కుటుంబ సభ్యులను పరామర్శించిన ట్రస్ట్ సభ్యులు నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి అందజేసిన పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. 22వవార్డు పరిధిలోని పేరారెడ్డిపల్లిలో నివాసం ఉండే గంగవరపు కొండమ్మ ఇటీవలే మతి చెందారు. ఆ కుటుంబాన్ని పరామర్శించిన ట్రస్ట్ సభ్యులు రూ.10వేలు ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆపత్కాలంలో తమకు ఆర్థికసాయం అందజేసిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్‌రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ప్రసాద్‌రెడ్డి, అచ్యులు నరసింహారెడ్డి, కె వి శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



క్షయ నివారణపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-మర్రిపాడు

క్షయ వ్యాధిపై ప్రజలు జాగ్రత్తలు వహిస్తే పూర్తిగా నయమవుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి నెల్లూరు – ముంబై జాతీయ రహదారి వరకు వైద్యసిబ్బంది భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మానవాళిని పట్టిపీడిస్తున్న వ్యాధుల్లో క్షయ ఒకటి అని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు, ఆయాసం, రాత్రివేళల్లో జ్వరం, బరువు తగ్గుట, ఆకలి మందగించడం, కఫంలో రక్తంపడుట, ఛాతి నొప్పి మొదలైనవి ఈ వ్యాధి లక్షణాలని తెలియజేశారు. క్షయ వ్యాధి ఊపిరితిత్తులపై దాడి చేస్తుందన్నారు. వ్యాధి సోకినవ్యక్తి ద్వారా గాలిలో విడుదలయ్యే తుంపర్ల ద్వారా, రోగి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు, మాట్లాడినప్పుడు సమీపంలోని వ్యక్తికి సోకే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యాధి సోకినవారు ఆరు నెలల పాటు మందులు వాడితే నియంత్రించవచ్చన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ శాంతి, ఆరోగ్య మండల విస్తరణ అధికారులు కొండారెడ్డి, జావీద్ సూపర్‌వైజర్ జగన్మోహన్, అంకిరెడ్డి ఓబయ్య, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అధికారులు

లింగ నిర్ధారణ నేరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సమాజంలో ఆడ, మగ అనే లింగ బేధం ఉండరాదని స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని డివిజనల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ వి సుధీర్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను పీడియాట్రిక్స్ వైద్యులు డాక్టర్ దినకర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష మెడికో సోషల్ వర్కర్ రమణతో కలిసి పట్టణంలోనే అన్ని స్కానింగ్ సెంటర్లను పరిశీలించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని వారికి సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. స్కానింగ్ సెంటర్లు ప్రభుత్వ నిబంధనలను ప్రకారం నడిపించాలని సూచించారు.

యునాని వైద్యాన్ని ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి



మండలంలోని ప్రజలు వాడుకలో ఉన్న యునాని వైద్యాన్ని ఉపయోగించుకోవాలి ఫార్మసిస్ట్ విప్లవ కుమారి పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ఉన్న ప్రభుత్వ ఆయుష్ యునాని వైద్యశాలలో అనేక రకాల రుగ్మతల వ్యాధులకు ప్రభుత్వం చక్కటి మందులు అధిక ఖర్చుతో కూడిన లేహాలు సిరప్‌లు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఫార్మసిస్ట్ విప్లవ కుమారి మాట్లాడుతూ యునానిలో ఎన్నో రుగ్మతలకు పరిష్కారాలు లభిస్తాయని, ఉదయగిరి ప్రాంతంలో ఆస్తమా, పైల్స్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అంతేకాకుండా చర్మ వ్యాధులు, మహిళల సమస్యలు, మైగ్రేన్, గ్యాస్ ట్రబుల్, బలహీనత, సాధారణ నొప్పులు లాంటి వాటికి యునాని వైద్యంలో చక్కటి పరిష్కారం ఉందని ఆమె తెలిపారు. మండలంలోని ఎక్కువ మంది ప్రజలు పైల్స్‌తో అస్మాతో బాధపడుతూ ఈ యునాని మందులతో దీర్ఘకాల వ్యాధులతో దూరమై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కావున మండల ప్రజలు యునాని మందులు వాడే పేషెంట్లు ఈ సేవలు పొందాలని ఆమె కోరారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సాధారణ ఎన్నికలలో భాగంగా ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సందర్భంగా ప్రతిఒక్కరూ నిబంధనలను పాటించాలని ఆర్‌డిఒ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.మధులత తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆత్మకూరు పట్టణంలో శనివారం కళ్యాణ మండపంలో సందర్శించారు. ఉత్తర్వులు లేకుండా రాజకీయ పార్టీల సమావేశాలు నిర్వహించుకోడానికి అనుమతించవద్దని సదరు కళ్యాణ మండపాల యజమానులను ఆదేశించారు. అనంతరం మద్యం షాపులను పరిశీలించారు. మద్యం దుకాణల లో ఎవ్వరికి కూడా బల్క్ ఆర్డర్ లో మద్యం సరఫరా చేయరాదని సదరు మద్యం దుకాణల యాజమానలకు ఆదేశములు జారీ చేయడం జరిగినది. అదేవిధంగా పట్టణంలోని పాన్ బ్రోకర్ దుకాణలలో పెద్ద మొత్తంలో బంగారును కుదవ పెట్టుకొని నగదు ఇవ్వవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిబంధనలను పాటించాలని వారికి సూచించారు. ఎన్నికల నిబంధన తూచా తప్పకుండా పాటించాలని ఆమె వారికి వివరించారు. ఆమెవెంట రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పృథ్వీరాజు, విఆర్‌ఒ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.



ఉదయగిరిలో అన్నదానం

ప్రజాశక్తి-ఉదయగిరి

మదర్ థెరిస్సా ఫౌండేషన్‌లోని నిరుపేదలకు బిఎంసిబి చేర్చి ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ భోజనం అందజేశారు. శనివారం స్థానిక ఎస్‌టి కాలనీ మదర్ థెరిస్సా ఫౌండేషన్‌లోని పేదలకు నల్లిపొగు ప్రసాద్ బిఎంసిబి చేర్చి ఎగ్జిక్యూటివ్ మెంబర్ వారి ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పండుగ సందర్భంగా భోజనం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీస్తుమార్గంలో ప్రతిఒక్కరూ నడుస్తూ సమాజంలో పేదలను ఆదరించాలని పొరుగువరిని ప్రేమిచాలని మంచి నడవడిక కలిగి జీవించాలని కోరారు. కార్యక్రమాన్ని ముందుగా చేర్చి సంఘకాపరి పరిమి సుధీర్‌కుమార్ ప్రారంభిచారు. కార్యక్రమంలో బిఎంసిబి చేర్చి సంఘ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కె.రాబోట్ ప్రభాకర్ బి.ఏసుదాసు ఎల్.అశోక్ కుమార్, ఎల్. సామ్రాట్ పాల్గొన్నారు.

పలుచోట్ల భగత్‌సింగ్‌కు నివాళులు

ప్రజాశక్తి-జలదంకి

జలదంకి సురే చెంచురెడ్డి భవనంలో మేలంగి ఆంథోనిబాబు అధ్యక్షతన శనివారం భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ భగత్ సింగ్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా, పోరాడిన అమరవీరులని ఆయన కొనియాడారు. 1931 మార్చి 23వ తేదీన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లను బ్రిటీష్ కసాయి ప్రభుత్వం ఉరి తీసిందని, అమరవీరులు ఈ దేశంలో సోషల్ యుగం రావాలని, మతోన్మాదం పోవాలని, దేశ సమైక్యత వర్ధిల్లాలని అందరికీ విద్య, వైద్యం, కూడుగుడ్డ, ఇల్లు, కనీస అవసరాల కోసం పోరాడారని తాళ్లూరు మాల్యాద్రి తెలియజేశారు. ఇప్పుడు బిజెపి మతోన్మాదం దేశంలో పెచ్చుమీరుతున్నందుకు బిజెపిని మద్దతుగా టిడిపి, జనసేన, వైసిపిలు వ్యవహరిస్తున్నాయని వాటికి వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ఆద్మీ, జై భారత్ తదితర ఇండియా బ్లాక్ పార్టీలను బలపరచడమే భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్ గురువులకు సరైన నివాళి అని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు రావి మాల్యాద్రి, డివైఎఫ్ఐ నాయకులు కట్టుబోయిన మాధవ, అవాజ్ కార్యకర్త ఎస్‌కె జానీ, కె.శ్రీనయ్య, తదితరులు నివాళులు జోహార్లు అర్పించారు.

ప్రజాశక్తి-నెల్లూరుడెస్క్ : ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో శనివారం అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆశ్రమ కోశాధికారి నెల్లూరు రవీంద్ర రెడ్డి, కమిటీ సభ్యులు గంపల మంజుల చిత్రపటాలకు భగత్ సింగ్ రాజ్ గురు చిత్రపటానికి మాలలు వేసి నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

అనంతరం అమరవీరులను స్మరించుకుంటూ మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీషర్లపై తిరుగుబాటు చేసి 23యేళ్ల వయసులోనే ఉరి కొయ్యను ముద్దాడిన వీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. గొప్ప విప్లవకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా చరిత్రలో నిలిచిపోయే వీరుడు భగత్ సింగ్ అని, విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శవంతంగా తీసుకొని దేశభక్తితో మెలగాలని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని కసాయి వీధిలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో శనివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో అమరజీవి భగత్‌సింగ్ చిత్రపటానికి డివైఎఫ్ఐ నాయకులు వై.కృష్ణమోహన్, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు వై.కృష్ణమోహన్ మాట్లాడుతూ అమరజీవి భగతసింగ్ పంజాబ్ రాష్ట్రంలో సామాన్య కుటుంబంలో జన్మించిన భగతసింగ్ చిన్న వయస్సులోనే దేశం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన మహనీయుడని కొనియాడారు. కేంద్రంలో పరిపాలిస్తున్న మతోన్మాద బిజెపి పాలనకు వ్యతిరేకంగా అవినీతిలో కురుకుపోతున్న ప్రభుత్వాలపై డివైఎఫ్ఐ కార్యకర్తలు సమైక్యంగా పోరాటాలను పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు వి.పెంచల నరసింహం, ప్రవీణ్, బి వినయ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్, రాకేష్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి రూరల్ : భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణంలోని క్రిస్టియన్ పేటలో ఉన్న నలంద స్కూల్లో శనివారం ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపిఎస్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, జన విజ్ఞాన వేదిక కావలి పట్టణ అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ కావలి పట్టణ కార్యదర్శి ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పంజాబ్ రాష్ట్రంలో పేద కుటుంబంలో జన్మించిన భగత్ సింగ్ చిన్న వయస్సులోనే దేశం కోసం తన ప్రాణాలర్పించిన మహనీయుడు భగత్ సింగ్ అన్నారు. కార్యక్రమంలో నలంద స్కూల్ ప్రిన్సిపల్ షఫీ, జ్యోత్స్న, లోకేష్, వర్షిత్, భాను, అలీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొవ్వూరు : శతువుల గుండెల్లో వణుకు పుట్టించిన షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా కొవ్వూరు మండలంలో సెంటర్లోని సీతా పోయిన్న సిపిఎం ఆఫీస్‌లో 93వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య పాల్గొని ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల నాయకులు బాబు, మల్లికార్జున్, విజయ్ కుమార్, నాగరాజు, కాలేశా, చాంద్ భాషా, బాబు, మేస్త్రి శీను, బుజ్జయ్య, సుబ్బారావు, నాయకులు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచయ్య ఆదేశాలతో వింజమూరు, ఉదయగిరి ప్రభుత్వ, ప్రయివేటు స్కానింగ్ కేంద్రాలలో చాకలికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె.మురళీధర్ ఆకస్మిక దాడులు నిర్వహించారు. అందులో భాగంగా ఉదయగిరిలో అనురాధ స్కానింగ్ సెంటర్, వేణు స్కానింగ్ సెంటర్, శ్రీవిద్య స్కానింగ్ సెంటర్‌లో ప్రభుత్వ వైద్యశాల స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల్లో గర్భిణులకు స్కానింగ్ చేసిన తర్వాత లింగ నిర్ధారణ చేయడం నేరమని ఆ విధంగా చేసిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిర్వాహకులను హెచ్చరించారు. ప్రతి స్కానింగ్ సెంటర్‌లో లింగ నిర్ధారణ చేయడం చట్ట విరుద్ధమని, ఆ విధంగా చేసిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలుగులో బోర్డులను ప్రదర్శించాలని, స్కానింగ్ చేసే డాక్టర్ వివరాలు, స్కానింగ్ మిషన్ వివరాలు, స్కానింగ్ కేంద్రం రిజిస్ట్రేషన్ రెన్యువల్ వివరాల సర్టిఫికెట్లు స్కానింగ్ తీసే వైద్యాధికారుల విద్యా అర్హతలు స్కానింగ్ వివరాల రిజిస్టర్ తదితర వివరాలు బోర్డుల రూపంలో ప్రదర్శించాలని ఆదేశించారు. నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా స్కానింగ్ నిర్వహిస్తే నాటివారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఆయనవెంట గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కలసపాటి.వెంకటసుబ్బయ్య, చాకలికొండ ఆరోగ్య సహాయకులు గురవయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నేతలు

'కాకర్ల'కు అభినందలు

ప్రజాశక్తి-ఉదయగిరి

టిడిపి లీగల్ సెల్ కమిటీ నియామకంపై టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు సందిరెడ్డి రామారావు అభినందలు తెలిపారు. శనివారం స్థానిక నరసింహారావు కాంప్లెక్స్ ఆవరణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షునిగా తనను టిడిపి అభ్యర్థి కాకర్ల సురేష్ నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. టిడిపి నాయకులే కాకుండా ఉమ్మడి అభ్యర్థులైన బిజెపి జనసేన కార్యకర్తలకు అండగా ఉండి వారి న్యాయపరమైన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అందులో భాగంగా 8మండలాల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉండేందుకు ఓ లీగల్ టీమును ఏర్పాటు చేస్తున్నామన్నారు. కల్లూరి తిరుపతయ్య, మనోరమ్మ, సిహెచ్ రమేష్, ఎం.అశోక్, షేక్ జమీర్, కిరణ్‌తోపాటు ఆఫీస్ లీగల్ సమాచారం కోసం మోతంగి తులసిని నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ పరిధిలోని కూటమినాయకులు, కార్యకర్తలు ఉపయోగించుకోవాలన్నారు.

సచివాలయంలో తహశీల్దారు తనిఖీ


ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల సచివాలయాన్ని శనివారం తహశీల్దారు నరసింహారావు తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. సర్టిఫికెట్లు మంజూరులో ప్రజా ప్రతినిధులు బొమ్మలు లేకుండా చూసుకోవాలని సచివాలయం ఉద్యోగస్తులకు తహశీల్దార్ సూచించారు. ఎన్నికల నియమావళి ప్రతి ఉద్యోగి పాటించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గిరీష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమేష్, విఆర్‌ఒ ఉదయగిరి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి రూరల్

ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో మండల పరిధిలోని తుమ్మలపెంట పంచాయతీ పెద్ద రాముడుపాలెం గ్రామానికి చెందిన టిడిపి నేతలు ఆ పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు, తుమ్మలపెంట సర్పంచ్ కొమరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపికి చెందిన పలువురు కార్యకర్తలు టిడిపికి గుడ్బై చెప్పి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తామంతా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వచ్చామన్నారు. దాంతో వారిని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి తుమ్మలపెంట పంచాయతీ టిడిపికి సంబంధించిన టిడిపి కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసిపి నాలుగేళ్ల కాలంలో కావలి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చెందిందని సిసిరోడ్లు, డ్రైయిన్లు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడంతో ప్రజలు టిడిపిని వీడి వైసిపిలో వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయిరెడ్డిని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించేందుకు తమవంతుగా పనిచేస్తామంటూ ముందుకొచ్చారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


తుమ్మలపెంట గ్రామస్తులకు కండువాకప్పుతున్న ఎంఎల్‌ఎ

వైసిపిలో కోళ్లదిన్నె గ్రామస్తుల చేరిక

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గం కోళ్లదిన్నె గ్రామస్తులు 40మంది శనివారం ఎంఎల్‌ఎ నివాసానికి తరలివచ్చి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆర్‌వి డిఎస్ సంస్థ నిర్వాహకుడు వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ తెలుగుదేశం అభ్యర్థి క్రిష్ణారెడ్డి వైఖరి సామాన్యులను ఆందోళనకు గురిచేసేలా ఉందన్నారు. ఇటువైపు ఎంఎల్‌ఎ ప్రతాప్‌రెడ్డి మంచితనం సంస్కారం పల్లె ప్రాంతాలనూ, పట్టణవాసులనూ ఆకర్షిస్తోందన్నారు. శాంతియుతంగా కష్టసుఖాలను పంచుకుని తోడుగా నిలిచే సంస్కారవంతమైన నాయకుడిగా ఎంఎల్‌ఎ వెంట నడిచేందుకు అన్ని గ్రామాల ప్రజలూ సిద్ధమవుతున్నారని తెలిపారు. వారిని పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమం నిరాటంకంగా సాగుతుందని తెలిపారు. తాను హ్యాట్రిక్ విజయం సాధిస్తే నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు సభ్యుడు జగదీష్ రెడ్డి, కోళ్లదిన్నెకు చెందిన పందిపోట్ల సుబ్బరాయుడు, మస్తాన్, నందిట్ల కన్నయ్య, భాస్కర్, ప్రభాకర్ రెడ్డి, యలమదాయ, రాంబాబు, రవి, వెంకట రమణయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


కోళ్లదిన్నె గ్రామస్తులకు కండువా కప్పుతున్న ఎంఎల్‌ఎ


రోదిస్తున్న మృతుని భార్య

విద్యుత్‌షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొండాపురం

విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని సాయిపేట పంచాయతీ అరుంధతీయవాడలో శనివారం చోటుచేసుకుంది. బాధితులు వివరాల మేరకు.. రానూతల జెరూసలేం (35) అనే వ్యక్తి ఇంటిలో టేబుల్ ఫ్యాన్ రిపేర్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి మృతి చెందాడు. ఆ సమయంలో తన భార్య పిల్లలు ఎవరు ఇంట్లో లేకపోవడంతో ఈ ఘటన జరిగింది. తాగునీరు కోసం వెళ్లిన తన భార్య సుద వచ్చేసరికి మృతుడు చలనం లేకుండా పడి ఉండటం గమనించిన ఆమె పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వాళ్ల వచ్చి చూసేసరికి చనిపోయి ఉన్నాడని తెలిపారు. మృతుడు జరుసలేముకు 10 సంవత్సరాల లోపు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అందరితో అందరితో కలిసి మెలిసి ఉండే వ్యక్తి మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.


కరపత్రాలు పంచుతున్న నాయకులు

నేడు పరిచయ కార్యక్రమం

ప్రజాశక్తి-కావలి

24న ఆదివారం ఆర్య వైశ్యులతో కావలి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పరిచయ కార్యక్రమం కావలి పట్టణంలోని బృందావనం కాలనీలో సాయంత్రం 6గంటలకు ప్రారంభం అవుతుందని, ఇప్పటికే అందరినీ ఆహ్వానించినట్లు. ఎవరికైనా ఆహ్వానం అందకపోతే అన్యదా భావించకుండా ఇదే ఆహ్వానంగా భావించి తరలి రావాలని కావలి ఆర్య వైశ్యులు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని పలువురు వైశ్యులకు ఆహ్వానాన్ని అందిస్తూ ఆర్యవైశ్యులు మాట్లాడారు. కావలి అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర ఎనలేనిదన్నారు. భవిష్యత్‌లో క్రిష్ణారెడ్డి మనకు అన్ని రంగాల్లో తన సహాయ సహకారాలు అందించాలని, అండగా మనకోసం నిలబడాలని పలు ముఖ్య విషయాలు ఒక ఇష్టాగోష్టిగా చర్చించేందుకు ఒక వేదికగా కలవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. వాసవీ మాత ముద్దు బిడ్డలైన ఆర్యవైశ్యులు తమ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇచ్చి, కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రచారంలో రాజకీయ పార్టీలు బిజీబిజీ

ప్రజాశక్తి -నెల్లూరు

ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. పోటాపోటీగా నియోజకవర్గ ప్రాంతాల్లో పర్యటనలు చేస్తూ ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకుంటూ ప్రచారంలో ముందుకు సాగిపోతున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రతిపక్షం, అధికారపక్షం అభ్యర్థులు తమదైన శైలిలో హామీలు ఇస్తున్నారు. టిడిపి ,జనసేన, బిజెపి కూటములు తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు వ్యూహాలు ప్రతి వ్యూహాలు పన్నుతున్నాయి. అధికార పార్టీ వైసిపి అభ్యర్థులు గతంలో తాము చేసిన హామీలన్నీ అమలు చేశామని, మరోమారు తమకు ఓట్లు వేసి గెలిపిస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీస్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకావాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ యువతకు పిలుపునిచ్చారు. స్థానిక నెల్లూరు నగరంలోని ఎంజి మాల్‌లో ఓటు హక్కు వినియోగంపై సెల్ఫీ పాయింట్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు హక్కుపై అవగాహన కల్పించడానికి స్వీప్ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెల్ఫీ పాయింట్ సెల్ఫీ పాయింట్ మే 11వ తేదీ వరకు ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని నెల్లూరు నగరంలోని ప్రజలందరూ వినియోగించు కోవాలని ఆయన తెలియజేశారు. జిల్లాలో మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. 18వ తేదీ నుంచి జిల్లాలో ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభమ య్యాయి. పరీక్షకేంద్రాల్లో ఇబ్బం దులు రాకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధి నివారణపై ఆశా కార్యకర్తలు భారీ ర్యాలీలు నిర్వహించి, క్షయ నివారణకు చర్యలు తీసుకోవడంపై అవగాహన కల్పించారు. పలుచోట్ల అధికారులు పర్యటించి ఎన్నికల నియామవళిని పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా కేంద్ర బలగాలు సైతం గ్రామాల్లో కవాతు నిర్వహించి ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. శనివారం భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతి కార్యక్రమాలను డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు నిర్వహించారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. వరిపంటల కోతల సమయం వస్తున్న సందర్భంగా అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. దళారుల వద్ద రైతులు మోసపోకూడదనే ఉద్దేశంతో తాము ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ఈ మేరకు కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రంగనాయకులపేటలోని శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.

వీక్షణం



కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల మాట విని మోసపోవద్దన్నారు. రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తుందని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలన్నారు. రైతులకు ధాన్యం తరలించేందుకు ఉచితంగా గోనె సంచులు రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది బాబు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి రాజారమేష్‌ప్రేమ్‌కుమార్

పటిష్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల మోడల్ ఆఫ్ కాంటాక్ట్‌ను పటిష్టంగా అమలు చేయలని అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి రాజారమేష్ ప్రేమ్ కుమార్, సహాయక రిటర్నింగ్ అధికారి కె.నెహ్రూ బాబులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పాన్ బ్రోకర్స్, ఫంక్షన్ హాల్స్, ప్రభుత్వ మద్యం దుకాణాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన పద్ధతులపై నిర్వాహకులకు సిబ్బందికి సూచనలు తెలియజేశారు. అసెంబ్లీ కార్యక్రమాలకు పాడకుండా ఫంక్షన్ హాల్ అన్ని నిబంధనలతో కోడి రాజకీయ నాయకులకు ఫంక్షన్ హాల్ ఇవ్వాలని అధికంగా మద్యం కొనుగోలు చేసే వారి సమాచారం ఇవ్వాలన్నారు. అధికంగా మద్యం అమ్మితే అతివారిపై చర్యలు తప్పవని ఎన్నికల నిబంధనలు ఉండగా పాన్ బోకర్స్ వద్దకు అధిక నగదుతో వడ్డీలకు వచ్చేవారి వివరాలను తెలపాలన్నారు. అనంతరం ఇంతవరకు జరిగిన స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. ఎన్నికలు నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో విఆర్‌ఒలు వెంకటరమణ, బిల్లుపాటి వెంకటేశ్వర్లు, సిబ్బంది నిర్వాహకులు పాల్గొన్నారు.

గౌరవనీయులైన గూడూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 26/2024

1. కట్టిబోయిన సిద్దయ్య
2. కొత్తాపు రమణమ్మ
3. కట్టిబోయిన జయమ్మ
4. కొండా లక్ష్మమ్మ
5. గంటల నరసయ్య ... వాదులు

Vs

NIL ... ప్రతివాదులు

జనరల్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమే మనగా పైన పేర్కొన్న వాదులైన 1 మరియు 2వ వారలు కట్టిబోయిన రమణయ్య తదనంతరం కట్టిబోయిన రామక్రిష్ణయ్య మరియు రామలక్ష్మమ్మ, ఓబులాయపల్లి గ్రామం, మరియు వాదులు 3 నుండి 5వ వారలు కట్టిబోయిన రమణయ్య తదనంతరం గంటల వెంకటమ్మ వారసులుగా ధృవీకరించవలసినదిగా పైకోర్టు నందు దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను అభ్యంతరములు ఉన్నయెడల ఆధారములతో **తే27-03-2024ది ఉదయం గం॥10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలుపవలసినది.

ఇట్లు
ఎస్.ఉమాశంకర్, బి.ఎల్.,
ఎం.విజయభాస్కర్ రెడ్డి, ఎం.ఎ., ఎల్ఎల్.ఎం.,
వాదుల తరపు న్యాయవాది

In The Court of The 1st Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 532/2022

M/s. Bank Of Baroda, Branch Office at Venkatachalam,Nellore Rep. by its senior branch manager - Plaintiff

Vs

1. **M/s Madhu Sree Medi Needs,** Rep.by its Proprietor **Thorati Sri Ramulu**
2. **Nallagatla Srinivasulu** - Defendants

Notice to 2nd Defendant

Nallagatla Srinivasulu,
S/o **N.Venkata Ramana,** H.No.23-1-523,
Arigalavari Street, Fathekhanpet,
SPSR Nellore District.

పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో బ్యాంక్‌లోన్ బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే26-04-2024ది** కి వాయిదా అయివున్నది. ఆ రోజు **ఉదయం 10.30 గం॥లకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

దామిశెట్టి సుభాషిణి, M.A., L.L.M., P.hd.,
వాది తరపు అడ్వకేటు, నెల్లూరు.

శ్రీ కావలి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I. A. No. 122/2021
I. A. No. 1007/2016
O.S.No. 140 /2010

Between:
పూనూరురత్నమాల – పిటిషనర్/వాది

Vs

1). **చదలవాడ ఈశ్వరమ్మ** (డైడ్)
మరియు ఇతరులు – రెస్పాండెంట్లు/ప్రతివాదులు

To,
R3). **చదలవాడ సుధాకర రావు,**
S/o లేట్ **వెంకయ్య** హిందూ,వయసు 60 సం॥లు,
R4). **చదలవాడ శ్రీహరి,** S/o లేట్ **వెంకయ్య,**
హిందూ, వయసు 49సం॥లు,
డోరు నెం.4-12-2.దొడ్లవారి వీధి, పాతవూరు, కావలి టౌన్. శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

3వ, 4వ రెస్పాండెంట్లకు నోటీసు

పిటిషనర్ కు I.A.No.122/2021 పిటిషనర్/ 3, 4 రెస్పాండెంట్లుగా ఉన్నటువంటి మీకు పై కోర్టు ద్వారా సమన్లు జారి కానందున పేపర్ పబ్లికేషన్ ద్వారా సదరు పిటిషన్ నందు 3,4రెస్పాండెంట్లు అగు మీకు నోటీసు నిమిత్తం వాయిదా **తే.26-03-2024ది.** కి వేయబడి ఉన్నది.ఆదినము **పగలు 10.30. గంటలకు** మీకు గల ఆక్షేపణలు శ్రీ సబ్ కోర్టు వారిఎదుట హాజరై తెలుపు కొనవచ్చును. లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది 26-03-2024.

ఇట్లు,
సి.హెచ్.వెంకటవాసులు.
ఎన్.వేణు బాబు.
పిటిషనర్ల తరుపు న్యాయవాదులు, కావలి.

కృష్ణాపురంలో రచ్చబండ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కృష్ణాపురం, బెడుసుపల్లి గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలసి మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి శనివారం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజలను సంక్షేమ పథకాల అందుతున్న తీరును, ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీటిని అందించాలనే లక్ష్యంతో గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞం పేరుతో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని, ప్రస్తుతం ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాటన్నింటిని పూర్తి చేసుకుంటూ వస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టుల్లో భాగంగా మన ప్రాంతానికి ఎంతో ఉపయోగపడే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిందని, రానున్న రోజుల్లో దాని ద్వారా జిల్లాకు సాగునీరు అందుతుందని, అదేవిధంగా ఉదయగిరి, ఆత్మకూరు మెట్ట నియోజకవర్గాల కోసం హైలెవల్ కెనాల్ నిర్మాణం కూడా జగన్‌మోహన్ రెడ్డి అతి త్వరగా పూర్తి చేస్తారని, దాని ద్వారా మెట్ట నియోజకవర్గాల్లో ప్రతీ ఎకరాకు సాగునీరు అందుతుందన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారని, నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి అప్‌గ్రేడ్ చేసిన ఆయన విద్యార్థుల చదువులకు అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నార న్నారు. మెట్ట ప్రాంతంలో విద్యాభివృద్ధి కోసం తమ కుటుంబం నవోదయ పాఠశాల, డిగ్రీ కళాశాలతో పాటు ఉదయగిరిలో మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయశాయ కళాశాల ఏర్పాటు చేసినట్లు, చదువుతోనే ఉన్నతస్థాయికి చేరుకో వచ్చున్నారు. విద్యార్థులు ప్రతిఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రజలందరూ గుర్తుంచుకునే విధంగా ఎన్నో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు తమ ప్రభుత్వంలో ప్రజలు గుర్తుంచుకోదగ్గ ఒక్క సంక్షేమ పథకమైనా గుర్తుందా అని ప్రశ్నించారు. అధికారం కోసమే పొత్తులు పెట్టుకుని వస్తున్నారని, ఇలాంటి పొత్తులను ప్రజలు నమ్మవద్దన్నారు. వైసిపి తరపున నెల్లూరు పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేస్తున్న రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడని, ఆయన పార్లమెంట్ అభ్యర్థిగా రావడం శుభ పరిణామమని, ఆయనతో పాటు ఆత్మకూరు ఎంఎల్ఎగా మేకపాటి విక్రమ్ రెడ్డి పోటీ చేస్తున్నారని, ఆయనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బూదవాడ మాజీ సర్పంచ్ లక్ష్మిరెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి కృష్ణప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు బేరి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి



చెంచుగానిపాలెంలో రక్తదానం

ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిధిలోని చెంచుగానిపాలెం గ్రామంలో శనివారం శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆ కళాశాల జాతీయ సేవా పథకం వారం రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా చెంచుగానిపాలెం గ్రామంలో పలు సేవా, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించగా, 6వ రోజు గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు, రక్తదానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. 23 మంది యువకులు రక్తదానం చేయగా 150మంది గ్రామ ప్రజలకు రక్తపోటు, మధుమేహం, రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ పేరూరి వెంకటసాయితేజ, వలంటీర్లు పాల్గొన్నారు.

వలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-వరికుంటపాడు

తమ వ్యక్తిగత కారణాలతో ఇద్దరు వలంటీర్లు రాజీనామా చేశారు. మండలంలోని పెద్దిరెడ్డిపల్లి క్లస్టర్లో పనిచేస్తున్న రాపల్లి వంశీకృష్ణ, విరువురు పంచాయతీలోని తూరిపాలెంలో వలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న రాచపుడి నాగేంద్రబాబు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాల వల్ల తాము రాజీనామా చేస్తున్నట్టు వెల్లడించారు. ఆ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ తోట వెంకటకృష్ణ కుమారికి అందజేశారు. ఆమె ఆమోదించారు.

ఇసుక తరలింపునకు అనుమతి లేదు..

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని పడమటి కంభంపాడు రీచ్‌లోని ఇసుకను తరలించేందుకు అనుమతి లేదని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఎన్నికల నియమావళిలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిలుపుదల చేశామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేపడితే చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు హెచ్చరించారు.

ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

రైల్వే ట్రాక్ పనుల కారణంగా గత పది నెలల నుండి చెన్నై - బిట్రగుంట - విజయవాడ ప్యాసింజర్ రైళ్లను తాత్కాలిక రద్దు రద్దు చేశారని, రైల్వే ట్రాక్ పునరుద్ధరణ పనులు వల్ల ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని కోరుతూ బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ జనరల్ మేనేజర్ వారికి బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ మురళీధర్ రెడ్డి వినతిపత్రం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్.నూరుద్దీన్ మాట్లాడుతూ సామాన్యులకు అందుబాటులో ఉండే ప్యాసింజర్ మెమో రైళ్లను రైల్వే ఉన్నత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. బిట్రగుంట - చెన్నై - విజయవాడ మధ్యలో ఉన్న ప్రయాణికులు, వ్యాపారస్తులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ప్యాసింజర్ రైళ్ల రద్దుతో అవస్థలు పడుతున్నారని తెలిపారు. బిట్రగుంట రైల్వే స్టేషన్ పరిధిలో ఇదివరకు నడిచే గుంటూరు, తిరుపతి ప్యాసింజర్ రైలు యథావిధిగా కొనసాగించాలని, ఇంటర్సిటీ, జనశతాబ్ధి లాంటి ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఇండియన్ మిషన్ కావలి డివిజన్ కన్వీనర్ బత్తుల రవిచంద్ర, మానవ హక్కుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు దాసరి సునీల్, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శశికుమార్, మండల అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, వాకర్ అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ చార్యులు, అభివృద్ధి కమిటీ కార్యదర్శి షేక్ అహ్మద్ బాషా, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

పోషణ పక్వా డ్ వారోత్సవాలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని కచిరి దేవరాయపల్లి, గౌరవరం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో శనివారం పోషణ పక్వాడ్ వారోత్సవాలను నిర్వహించారు. కచేరీదేవరాయపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ అనంతసాగరం ప్రాజెక్ట్ సిడిపిఒ పాల్గొని పద్మావతి మాట్లాడుతూ గర్భిణులకు బాలింతలకు చిన్న పిల్లలకు అవసరమయ్యే పోషక పదార్థాల గురించి అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే వస్తువులలో పోషకాలతో కూడిన పదార్థాలు లబ్ధిదారులకు ఇస్తున్నామన్నారు. ఈ పదార్థాలు తినడం వల్ల బాలింతలు, గర్భిణులు, చిన్నపిల్లలు సంపూర్ణమైన ఆరోగ్యవంతులుగా తయారవుతారన్నారు. పాలు, గుడ్లు వాటిలో పోషక పదార్థాలు ఎక్కువగా ఉంటాయని క్రమం తప్పకుండా వాటిని ఆహారంలో తీసుకోవాలని సూచించారు. పోషక పదార్థాలను ప్రదర్శించి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శారద, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగమణి, కచేరిదేరయపల్లి అంగన్‌వాడీ వర్కర్లు రమ, ప్రమీల, లక్ష్మి, గౌరవరం అంగన్‌వాడీ వర్కర్లు నిర్మల, మదనిక, లబ్ధిదారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిడిపిఒ పద్మావతి



మాట్లాడుతున్న ఆశా వర్కర్లు

టిబి నివారణకు మందులు తప్పనిసరి

ప్రజాశక్తి-సీతారామపురం

టిబి వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండి, సరైన సమయంలో వ్యాధిగ్రస్తులు మందులను వాడాలని మెడికల్ ఆఫీసర్ ఎ.స్వప్న తెలిపారు. శనివారం అంతర్జాతీయ టిబి దినోత్సవం సందర్భంగా స్థానిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ర్యాలీగా బస్టాండ్ కూడలి వరకు వచ్చి బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. టిబి వ్యాధి గురించి దాని చికిత్స గురించి నినాదాలు చేస్తూ టిబి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ వస్తే తీసుకోవాల్సిన చికిత్స గురించి తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు వారాలు మించి దగ్గు ఉన్నా, బరువు తగ్గుతున్నా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి పరీక్ష చేయించుకోవాలన్నారు. టిబి జబ్బు నిర్ధారణ జరిగితే పిహెచ్‌సిలో మందులు ఉచితంగా పంపిణీ చేస్తామని, మందులతో పాటు పోషకాహారం, ఆరు నెలలపాటు నెలకు రూ.500 ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ మజీద్, పిహెచ్ఎన్ కృష్ణమ్మ, పిహెచ్ఎస్ రియాజ్, హెల్త్ అసిస్టెంట్స్, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆటల పోటీలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతుల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ, విద్యార్థులు గౌరవరం గ్రామంలో స్పెషల్ క్యాంప్‌లో భాగంగా ఆరవ రోజు ఎలిమెంటరీ స్కూల్ బాలబాలికలకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6వ రోజు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశామని, పిల్లలకు ఆటలు వల్ల కలుగు ప్రయోజనాలు కూడా బాలబాలికలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్ కుమార్, స్కూల్ టీచర్ లైన కేశవరావు, రమాదేవి, మాధవి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి మండలం గండిపాలెం ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో 5, 6, 7, 8 తరగతులు, జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని గండిపాలెం పాఠశాల ప్రిన్సిపాల్ జె.పుష్పరాజ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 25న జిల్లా ముఖ్య కేంద్రాలలో నిర్వహిస్తారని, ఈ గురుకుల పాఠశాలలో ప్రవేశం కోసం 31వ తేదీలోపు వరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య, ఉచిత వసతిలో పాటు సిఎంపి, సిపి, నీట్, ఐఐటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.